జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజాల కోసం
నిజామాబాద్
బుధవారం 16 సెప్టెంబర్ 2024 www.prajajyothinews.com పేజీలు :03

## ఇంటింటికి బీజేపి సభ్యత నమోదు



**బోధన్ రూరల్, ప్రజా జ్యోతి,అక్టోబర్ 15 :** – సాలుర మండలంలోని హున్సా గ్రామంలో ఇంటింటికి బీజేపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అడ్లూరిశ్రీనివాస్,బోధన్ నియోజకవర్గ సీనియర్ నాయకులు నరసింహ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీజేపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర బీజేపి ఆదేశాల మేరకు మంగళవారం హున్సా గ్రామంలో ఇంటింటికి బీజేపి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామస్థులు,యువకులు ద్వార మంచి స్పందన లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు అశోక్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి సాయినాథ్, ఎర్రంసాయిలు,గంగాధర్ బస్వంత్ రావు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు ఇవ్వకున్నా...

# కాంట్రాక్టర్లు రైల్వే బ్రిడ్జీల పనులు చేస్తున్నారు



### - విలేకరుల సమావేశంలో ఎంపీ అర్వింద్

ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో

రైల్వే ఓవర్ బ్రిడ్జీల పనులపై కలెక్టరేట్ లో మంగళవారం ఎంపీ అరవింద్ ధర్మపురి రివ్యూ నిర్వహించారు. అనంతరం ఎంపీ విలేకరులతో మాట్లాడుతూ దేశంలోని 543 పార్లమెంట్ నియోజకవర్గాలకు ఒక్క నిజామాబాద్ నియోజకవర్గానికే 7 ఆర్ వోబీలు మంజూరయ్యాయని, ఒకదానికి సంబంధించిన పనులు పూర్తికాగా, నాలుగు వివిధ దశల్లో ఉన్నాయని, బోధన్ లో ఒక ఓవర్ బ్రిడ్జి, మరో అండర్ బ్రిడ్జి పనులు ప్రారంభమవుతాయన్నారు. రైల్వే బ్రిడ్జీలకు సంబంధించిన అంశంపై తాను ఇప్పటికే చాలా సార్లు మాట్లాడానని, ఆ విషయం పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కు తెలియదేమోనని అన్నారు. మాధవనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జీ ఒక్కటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ప్రారంభమైందని, మిగతా బ్రిడ్జీలన్నీ వందశాతం రైల్వేశాఖకు చెందినవేనని తెలిపారు. మాధవనగర్ ఆర్ వో బీ అంచనా రూ. 93కోట్లు కాగా, రివైజ్డ్ ఎస్టిమేషన్ రూ. 103 కోట్లయ్యిందని, రూ. 10కోట్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయాలన్నారు. 2024 ఏప్రిల్ లో అంచనాలు రూపొందించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. జూన్ 2025 నాటికి రైల్వే పరిధిలోని పనులు పూర్తవుతాయని, అదే సమయానికి తమ పరిధిలోని పనులను పూర్తి చేస్తామని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు ఎందుకు ఇవ్వడం లేదని అర్వింద్ ప్రశ్నించారు.

## ట్రాన్స్ఫార్మర్ల దొంగలను పట్టుకున్న పోలీసులు



బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,అక్టోబర్ 15: ఇటీవల ట్రాన్స్ఫార్మర్లను పగలగొట్టి అందులోని కాపర్ని దొంగిలించిన దొంగలను బోధన్ పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం సాయంత్రం రూరల్ సిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ బోధన్ టౌన్,నవీపేట్,బోధన్ రూరల్,నందిపేట్,వర్ని పోలీస్ స్టేషన్లలో వీరిపై గతంలో కూడా కేసులు నమోదైనట్లు ఆయన తెలిపారు. దొంగతనం చేసిన కాపర్ నో మహారాష్ట్రకు తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు. వీరి వద్ద నుండి 50 వేల విలువైన కాపర్లు స్వాధీనం చేసుకొని యేసు నమోదు చేసి రిమాండ్కు తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించి దొంగలను పట్టుకున్న పోలీస్ సిబ్బందిని ఎసిపి అభినందించారు. విలేకరుల సమావేశంలో రూరల్ సీఐ విజయ్ బాబు,ఎస్ హెచ్ ఓ మచ్చేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## డివిజన్ సమస్యలపై అర్బన్ ఎమ్మెల్యేను కలిసిన

# సుంకరి రాజశేఖర్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ:** నగరంలోని 27వ డివిజన్ రోడ్లు, డ్రైనేజీ, ఇతర సమస్యల పరిష్కారం కోసం డివిజన్ బిజెపి యువ నాయకుడు సుంకరి రాజశేఖర్ ఆధ్వర్యంలో బ్యాంకు కాలనీ ప్రజలు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కలిసి వినతిపత్రం అందించారు. డివిజన్ సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని సుంకరి రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంకరి రాములు ,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు ఇవ్వకున్నా కాంట్రాక్టర్లు రైల్వే బ్రిడ్జీల పనులు చేస్తున్నారు

## విలేకరుల సమావేశంలో ఎంపీ అర్వింద్

ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో

రైల్వే ఓవర్ బ్రిడ్జీల పనులపై కలెక్టరేట్ లో మంగళవారం ఎంపీ అరవింద్ ధర్మపురి రివ్యూ నిర్వహించారు. అనంతరం ఎంపీ విలేకరులతో మాట్లాడుతూ దేశంలోని 543 పార్లమెంట్ నియోజకవర్గాలకు ఒక్క నిజామాబాద్ నియోజకవర్గానికే 7 ఆర్ వోబీలు మంజూరయ్యాయని, ఒకదానికి సంబంధించిన పనులు పూర్తికాగా, నాలుగు వివిధ దశల్లో ఉన్నాయని, బోధన్ లో ఒక ఓవర్ బ్రిడ్జి, మరో అండర్ బ్రిడ్జి పనులు ప్రారంభమవుతాయన్నారు. రైల్వే బ్రిడ్జీలకు సంబంధించిన అంశంపై తాను ఇప్పటికే చాలా సార్లు మాట్లాడానని, ఆ విషయం పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కు తెలియదేమోనని అన్నారు. మాధవనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జీ ఒక్కటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ప్రారంభమైందని, మిగతా బ్రిడ్జీలన్నీ వందశాతం రైల్వేశాఖకు చెందినవేనని తెలిపారు. మాధవనగర్ ఆర్ వో బీ అంచనా రూ. 93కోట్లు కాగా, రివైజ్డ్ ఎస్టిమేషన్ రూ. 103 కోట్లయ్యిందని, రూ. 10కోట్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయాలన్నారు. 2024 ఏప్రిల్ లో అంచనాలు రూపొందించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. జూన్ 2025 నాటికి రైల్వే పరిధిలోని పనులు పూర్తవుతాయని, అదే సమయానికి తమ పరిధిలోని పనులను పూర్తి చేస్తామని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు ఎందుకు ఇవ్వడం లేదని అర్వింద్ ప్రశ్నించారు. రివైజ్డ్ ఎస్టిమేషన్ కు సంబంధించిన రూ. 10కోట్లు మంజూరు చేయించడంతోపాటు కాంట్రాక్టర్ కు బిల్లులు ఇప్పించాలని మహేశ్ కు సూచించారు. అర్సపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు రూ. 135.9 కోట్లతో చేపట్టగా, అందులో 95శాతానికిపైగా కేంద్ర ప్రభుత్వ నిధులేనని ఎంపీ తెలిపారు. షెడ్యూల్ కన్నా ముందే పనులు కొనసాగుతున్నాయని, మూడున్నర ఎకరాల భూ సేకరణ పెండింగ్ ఉందన్నారు. ఆగస్టు నుంచి బిల్లులు



ఇవ్వకున్నా కాంట్రాక్టర్ పనులు చేస్తున్నారని, రూ. 4.5 కోట్ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి భూ సేకరణ పూర్తి చేయించాలని సూచించారు. ఆర్మూర్ లో పనులు సెప్టెంబర్ లోనే పూర్తి కాగా, రూ. 5కోట్ల బిల్లులు పెండింగ్ లో పెట్టారని, రెండు నెలలవుతున్నా బిల్లులు ఇవ్వడం లేదన్నారు. త్వరగా బిల్లులు క్లియర్ చేయించాలని సూచించారు. ఇవన్నీ మహేశ్ కు తెలియదా? అని ప్రశ్నించారు. దేశంలోనే కాంప్లికేటెడ్ అడవి మామిడిపల్లి ఆర్వోబీ అని, అడవి మామిడిపల్లి వద్ద రైల్వే బ్రిడ్జి పనులను రూ. 23.7కోట్లతో చేపట్టగా, కాంట్రాక్టర్ కు ఇప్పటి వరకు నయాపైసా ఇవ్వలేదని అర్వింద్ అన్నారు. అయినప్పటికీ కాంట్రాక్టర్ పనులు చేపడుతున్నారన్నారు. నెల రోజులపాటు ట్రాఫిక్ ను మళ్లి పనులు పూర్తి చేసి ఇస్తానని కాంట్రాక్టర్ చెబుతున్నాడని, రెండు మూడు రోజుల్లో ఈ విషయంపై స్పష్టత ఇవ్వాలని కలెక్టర్ ను కోరినట్లు ఎంపీ తెలిపారు.

## ఆరుగురు కానిస్టేబుళ్లు బదిలీ

ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:

నిజామాబాదు పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఆరుగురు కానిస్టేబుల్ లను బదిలీ చేస్తున్నట్లు సిపి కల్మేశ్వర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో ఆరో టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి ముగ్గురు బదిలీ కాగా సిరికొండ,ధర్పల్లి,త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ల నుండి ఒక్కొక్కరి చొప్పున బదిలీ అయ్యారు. వీరిని అడ్మినిస్ట్రేషన్ గ్రౌండ్స్ లో భాగంగా బదిలీలు చేయడం జరిగిందని సిపి ఉత్తర్వులో ప్రకటించారు .

## వరికోత మిషన్ వర్షకాలనికి లీజుకు

బోధన్ ప్రతినిధి అక్టోబర్ 14(ప్రజాజ్యోతి):

రేంజల్ మండల కేంద్రంలోని ఐకెపి కి చెందినటువంటి వరి కోత మిషన్ ను ఈ వర్షాకాలనికి లీజుకి ఇవ్వడం జరుగుతుందని ఓ ప్రకటనలో ఏపీఎం చిన్నయ్య తెలిపారు. మంగళవారం నాడు మహిళా మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీ అధ్యక్షతన సమావేశం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఆసక్తి గల రైతులు మండలంలోని ఎవరైనా లీజుకు తీసుకోవచ్చని తెలిపారు. లీజుకు తీసుకునే వారు రెంజల్ ఐకెపి కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.


## బోధన్ లోని వడ్ల వ్యాపారి ఇంట్లో చోరీ





బోధన్ రూరల్, ప్రజా జ్యోతి,అక్టోబర్ 15 : – బోధన్ పట్టణం ఆచన్ పల్లిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ లో సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు వడ్ల వ్యాపారి ఇంట్లో దోపిడీకి పాల్పడ్డారు. తాళం వేసి ఉన్న ఇల్లును టార్గెట్ చేసుకొని దొంగ తనానికి పాల్పడ్డారు. వడ్ల వ్యాపారి అయిన శాఖమూరి వెంకటేశ్వర్ రావు ఇంట్లో నుండి 50 లక్షల నగదు,ఇరవై తులాల బంగారం ఎత్తుకెళ్ళినట్లు ఏసిపి శ్రీనివాస్ వెల్లడించారు. ఇంటి యజమాని కుటుంబ సభ్యులు హైదరాబాద్ లో గల చుట్టాల పెళ్లికి వెళ్లడంతో తాళం వేసిన ఇల్లును గమనించిన దుండగులు దొంగతనానికి పాల్పడ్డట్లు అయన తెలిపారు. బాధితుల పిర్యాదు మేరకు ఏసిపి శ్రీనివాస్,పట్టణ సీఐ వెంకట నారాయణతో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని ఇంటి యజమాని వద్ద సమాచారం సేకరించి క్లూస్ టీమ్ ను పిలిపించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## బోధన్ ఎంఐఎం కౌన్సిలర్ అరెస్ట్..




ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి : పోలీసుల విధులకు ఆటంకం కలిగించి దౌర్జన్యం చేసిన ఎంఐఎం కౌన్సిలర్ ను పోలీసులు అరెస్టు చేశారు. బోధన్ పట్టణంలో సోమవారం రాత్రి స్థానిక కౌన్సిలర్ అల్తాఫ్ ఎగ్జిబిషన్ వద్ద జరిగిన గలాటాలో తన తండ్రిని పోలీసులు స్టేషన్ కు తరలించారు. తన తండ్రిని పోలీసులు పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లిన విషయం తెలిసిన కౌన్సిలర్ అల్తాఫ్ అక్కడ పోలీస్ స్టేషన్ లో వీరంగం సృష్టించాడు. పోలీసులను, అధికారులను నెట్టేశాడు. తన తండ్రిని ఎలా స్టేషన్ కు తీసుకువచ్చారని చిందులు వేశాడు. దానితో పోలీసులు విధులకు ఆటంకం కలిగించినందుకు అల్తాఫ్ పై కేసు నమోదు చేశారు. ఇది వరకే అల్తాఫ్ పై హత్యాయత్నం కేసుతో పాటు ఇతర కేసులు ఉండడంతో అతన్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

# పెండింగ్ ఫీజు రీయంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి: పీ.డీ.యస్.యు డిమాండ్

### ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల యాజమాన్యంతో చర్చలు జరిపి సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ చూపాలి- నామాల ఆజాద్ పిడిఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి




ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: రాష్ట్రంలో గత మూడు ఏళ్ల నుండి రూ. 6వేల కోట్లకు పైగా పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్ విడుదల చేయాలని పీ.డీ.యస్.యు.ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో ఎన్.ఆర్. భవన్ కోటపల్లి ఆఫీస్ లో పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లి పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ మాట్లాడుతూ,రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కారం పట్ల చిత్తశుద్ధితో పనిచేసే సమస్యలు పరిష్కారం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. గత ప్రభుత్వం విద్యారంగం పట్ల అనుసరిస్తున్న విధానాలు అవలంబిస్తుందన్నారు. ఏండ్ల తరబడి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ %ద% రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో తీవ్ర అలసత్వం వహిస్తుందన్నారు. గత 3ఏళ్లుగా ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల ఇప్పటికే చాలా రకాల ప్రవేశ పరీక్షలు పూర్తి అయ్యి ఉన్నత చదువులకు వెళ్ళేవారికి తీవ్ర ఇబ్బందులు, ఎదురవుతున్నాయన్నారు. పేద విద్యార్థులు అప్పులు చేసి మరీ సర్టిఫికేట్స్ తీసుకుంటున్నారని తెలిపారు. ఒక్కప్రక్కన విద్యార్థులు ఇబ్బందులు, మరోవైపు యాజమాన్యాలు అప్పులు, జీతాలు చెల్లించలేమని సోమవారం నుంచి కళాశాలల బంద్ కు పిలుపునివ్వడ బాధాకరమన్నారు. ప్రభుత్వం యాజమాన్యాలతో చర్చించి పేద, మధ్యతరగతి విద్యార్థులకు నష్టం లేకుండా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ ప్రైవేటు రంగంలోని డిగ్రీ, పిజి కళాశాలల్లో ఎక్కువ మంది పేద, మధ్యతరగతి, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ విద్యార్థులు ఉన్నారన్నారు. ప్రభుత్వ మొండి వైఖరి వలన వారు తీవ్రంగా నష్టపోతారని, ఒక్కప్రక్కన విద్యలో విప్లవాత్మక మార్పులంటూ ఇంటర్నేషనల్ స్కూల్స్ ప్రారంభం చేస్తూనే విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజులను విడుదల చేయక పోవడం దుర్మార్గమన్నారు. తెలంగాణలో ఉన్నత విద్యారంగానికి ప్రాధాన్యత తగ్గించి విద్యను నిరుగార్చే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వం ఫీజులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని ఎడల విద్యార్థి ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.నరేందర్, డాక్టర్ కర్క గణేష్, జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్, జిల్లా నాయకులు మహిపాల్, నాయకులు మమత, నజీర్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



బోధన్ ప్రతినిధి అక్టోబర్ 14(ప్రజాజ్యోతి):

రెంజల్ మండలంలోని తాడ్ బిలోలి గ్రామంలో మంగళవారం రోజున సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదా ప్రజలకు అండగా నిలుస్తుంది అని అన్నారు అలాగే తాడ్బిలోలి గ్రామం తరుపున బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గోసుల శ్రీనివాస్, సాయి రెడ్డి, కుద్దుస్, శ్రీనివాస్ క్రాంతికుమార్, సురేష్ పటేల్, బాబా నాయక్, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం పార్టీ మహాసభలను

# విజయవంతం చేయాలి




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ఈ నెల 20న జరుగబోయే సీపీఎం పార్టీ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కమిటీ సభ్యురాలు సుజాత పిలుపునిచ్చారు. మంగళవారం నాందేవ్ వాడలోని సిపిఎం ఆఫీస్ లో నగర కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యురాలు సుజాత మాట్లాడుతూ నిరంతరం ప్రజల సమస్యలపై పోరాడుతూ స్థానిక సమస్యలు పరిష్కారం కోసం నిరసనలు దీక్షలో ఆందోళనలో అనేక కార్యక్రమాలు పోరాడుతున్నామని, ఈ మహాసభకు పార్టీ సభ్యులు పార్టీ శ్రేయోభిలాషులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు కటారి రాములు, నల్వాల నరసన్న, బొప్పని అనసూజ పాల్గొన్నారు.

# రూ. 10 వేల పింఛన్ ఇవ్వాలి

## ఎమ్మెల్యే వేములకు కిడ్నీ బాధితుల విజ్ఞప్తి



**మోర్తాడ్, అక్టోబర్ 14 ప్రజాజ్యోతి:** కిడ్నీ సమస్యలతో బాధ పడుతున్న తమకు నెలకు రూ. 10 వేల పింఛన్ ఇవ్వాలని బాధితులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా అసెంబ్లీలో తమ గురించి ప్రస్తావించాలని బాధితులు.. మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాలకు చెందిన బాధితులు వేల్పూర్‌లో సోమవారం ఎమ్మెల్యే వేములను కలిశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కిడ్నీ బాధితులమంతా కలిసి ప్రజాభావన్‌కు వెళ్లి వినతిపత్రం సమర్పించామని, అయినా ఎలాంటి స్పందనలేదని వేముల దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యేలను కలిసి తమ గోడు వెల్లబోసుకుంటున్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో ఎంఎస్ 43 ద్వారా కిడ్నీ బాధితులకు ప్రతినెలా రూ. 10 వేల పింఛన్ ఇస్తున్నదని, అదే విధంగా తెలంగాణలోనూ ఇవ్వాలని కోరారు. కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ అయిన వారు, కిడ్నీ సమస్యలు ఉన్న వారు పని చేసే పరిస్థితి ఉండని, డయాలసిస్ కోసం ప్రతినెలా దవాఖానల చుట్టూ తిరగాల్సి వస్తుందని, ఈ నేపథ్యంలో కుటుంబ పోషణ భారంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ప్రశాంత్‌రెడ్డి బీఆర్ఎస్ తరఫున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

# పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి ఏఐఎస్ఎ

**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో**

తెలంగాణ ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను విడుదల చేయకుండా విద్యార్థులకు నానా ఇబ్బందులు గురిచేస్తూనేఉంది దీని నిరసిస్తూ ఈరోజు ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ) నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి లి ఏఐఎస్ఎ జిల్లాలి కార్యదర్శి జ్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే మొత్తం బకాయిలను ఒకేసారి విడుదల చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి గారు పది నెలలు గడుస్తున్న ఇప్పటివరకు ఎలాంటి ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చెయ్యలేదు, మరోపక్క గత మూడు సంవత్సరాల నుంచి ఫీజు రియంబర్స్మెంట్ రాక కళాశాలలో పనిచేస్తున్న సిబ్బందికి పూర్తిస్థాయిలో జీతాలు చెల్లించలేక , ప్రైవేటు డిగ్రీ ,పీజీ కళాశాలలు అద్దె భవనాల్లో కొనసాగుతున్న వాటి అద్దె చెల్లించ లేకుండా నాన్న యాతన పడుతాం పడుతూ కళాశాల నడుపుతుంటే వారు కూడా నిన్నటి నుండి రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ పీజీ కళాశాలల బందుకు పూనుకోవడం జరిగిందని.. అయినా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తకుండా వివరిస్తున్నది. ఒకపక్క విద్యార్థులు వారి తల్లిదండ్రులు వారి భవిష్యత్తు పట్ల ఆందోళన చెందుతుంటే, రానున్న రోజుల్లో సెమిస్టర్ పరీక్షల దగ్గరకు వస్తున్న సందర్భంలో తరగతులు నిర్వహణ లేక విద్యార్థుల



భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లిపోయే పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతుంది.. ఇలాంటి వాటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని లేనటువంటి పక్షంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం

# తెయూ రిజిస్ట్రార్‌ను కలిసిన ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యజమాన్యాలు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి :**

గత మూడు సంవత్సరాల నుండి స్కాలర్షిప్పులు రాకపోవడంతో డిగ్రీ ,పీజీ కళాశాలలను గత రెండు రోజుల నుండి బంద్ పెట్టడం జరిగింది. కళాశాలలు బంద్ పెట్టడానికి గల కారణాలను తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య యాదగిరి,ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య చంద్ర శేఖర్ ని కలిసి వివరించినట్లు అసోసియేషన్ అధ్యక్షులు హరిప్రసాద్,?కో ఆర్డినేటర్ నరాల సుధాకర్ తెలిపారు. ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులు రాకపోవడంతో ఉద్యోగులకు గత కొన్ని నెలల నుండి జీతభత్యాలు ఇవ్వలేక పోతున్నామని తెలిపారు. ప్రభుత్వానికి తమ ఇబ్బందులను తెలుపాలని విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్ రాజు, సూర్యప్రకాశ్,సుజన్, అరుణ్ కుమార్,రాజు,శ్రీనివాస్,అతీఖ్ తదితరులు పాల్గొన్నారు

# ఏసీపీ ఆఫీసు ఎదుట ధర్నా

- దుర్గామాత విగ్రహంతో బైఠాయింపు
- సౌండ్‌సిస్టమ్‌ను తీసుకెళ్లడంపై ఆగ్రహం
- ఏసీపీ, పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు
- కాంగ్రెస్‌కు తొత్తులుగా మారారని మండిపాటు
- దిగొచ్చిన పోలీసులు.. సౌండ్ సిస్టమ్ వెనక్కి

**ఆర్మూర్‌టౌన్, అక్టోబర్ 14 ప్రజాజ్యోతి:** : ఆర్మూర్ ఏసీపీ కార్యాలయం ఎదుట సోమవారం ఉద్రిక్తత నెలకొంది. హిందూ సంఘాలు, బీజేపీ నేతలు దుర్గామాత విగ్రహంతో ఆఫీసు ముందర బైఠాయించారు. దేవీ శోభాయాత్ర సందర్భంగా నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకున్న సౌండ్‌సిస్టమ్‌ను పోలీసులు తీసుకెళ్లడంతో భక్తులు ఆందోళనకు దిగారు. జిల్లాలో డీజేలను నిషేధిస్తూ సీపీ ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే ఆర్మూర్‌లోని త్రిపుర యూత్ క్లబ్ సభ్యులు దుర్గామాత శోభాయాత్ర సందర్భంగా నిబంధనల మేరకు సౌండ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకున్నారు. అయితే, దాన్ని కనీసం ప్రారంభించక ముందే పోలీసులు వచ్చి సౌండ్ సిస్టమ్‌ను తీసుకెళ్లారు. దీంతో యూత్ సభ్యులు, బీజేపీ నాయకులు పోలీసు స్టేషన్‌కు చేరుకున్నారు. నిబంధనల ప్రకారం ఏర్పాటు చేసుకున్న సౌండ్ సిస్టమ్‌ను తిరిగి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అయితే, ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డిని అడిగి తీసుకెళ్లాలని సిబ్బంది



చెప్పడంతో భక్తులు తీవ్ర ఆగ్రహానికి లోనయ్యారు. నిమజ్జనానికి తీసుకెళ్తున్న దుర్గామాత విగ్రహాన్ని ఏసీపీ ఆఫీసు వద్దకు తీసుకొచ్చి బైఠాయించారు. దీంతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు వచ్చి నచ్చజెప్పేందుకు యత్నించగా, సౌండ్ సిస్టమ్‌ను తిరిగి ఇచ్చేదాకా ఆందోళన విరమించబోమని యువకులు స్పష్టం చేశారు. ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డిని ట్రాన్స్‌ఫర్ చేయాలని, పోలీసుల జులుం నశించాలని నినాదాలు చేశారు. పోలీసులు కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా పని చేస్తున్నారని మండిపడ్డారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారుతుండడంతో దిగి వచ్చిన పోలీసులు.. చివరకు సౌండ్ సిస్టమ్‌ను అప్పగించారు. దీంతో యూత్ సభ్యులు ఆందోళన విరమించడంతో పరిస్థితి సద్దుమణిగింది. ఆర్మూర్ పోలీసులు అతిగా వ్యవహరించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకున్నా సౌండ్ సిస్టమ్‌లను సీజ్ చేసి తీసుకెళ్లడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.